# చర్యాశీలత లేనిది... జీవ విచ్ఛిన్నం కానిది

## ప్లాస్టిక్-ఉపయోగాలు-నష్టాలు


**కృత్రిమ దారాలు**

- మెట్రో రసాయనాల నుంచి తయారయ్యే దారాలను 'కృత్రిమ దారాలు' అంటారు.
- **పాలిమర్:** ఒకే విధమైన చిన్నచిన్న అణువులన్నీ కలిసి ఏర్పడే పెద్ద అణువును 'పాలిమర్' అంటారు.
- **నైలాన్:** నేలబొగ్గు, నీరు, గాలి నుంచి తయారు చేసిన కృత్రిమ దారాన్ని 'నైలాన్' అంటారు.
- **స్పిన్నరెట్ :** అతిచిన్న రంధ్రాలు కలిగి లోహపు పళ్లెం నుంచి పాలిఎమైడ్‌ల ఘనపు ముక్కలను కరిగించి తోయడం.
- **రేయాన్:** సెల్యూలోజ్‌తో తయారు చేసిన కృత్రిమ పట్టుదారాన్ని 'రేయాన్' అంటారు.
- **మిశ్రణం:** ఏదైనా కృత్రిమ దారాన్ని రెండు లేదా ఎక్కువ ఇతర దారాలతో కలిపే ప్రక్రియను 'మిశ్రణం' అంటారు.
- **అక్రలిక్:** నేలబొగ్గు, గాలి, నీరు, నూనె, సున్న పురాయి నుంచి తయారుచేసిన దారాన్ని 'అక్రలిక్'' అంటారు.
- **టెరిసిల్క్:** టెర్లిన్ సిల్క్‌తో మిశ్రణం చేయటాన్ని 'టెరిసిల్క్' అంటారు.
- **టెరి ఊల్:** టెర్లిన్‌ను ఊల్‌తో మిశ్రణం చేయటాన్ని 'టెరి ఊల్' అంటారు.
- **రీసైక్లింగ్:** విరిగిపోయిన, వాడలేని, పాతబడిన ప్లాస్టిక్‌లను వివిధ పద్ధతుల్లో శుభ్రపరచి తిరిగి కొత్త వస్తువులను తయారు చేయటాన్ని 'రీసైక్లింగ్' అంటారు.
- **4R ల సూత్రం:** ప్లాస్టిక్‌లను తగ్గించడం, రీసైకిల్ చేయడం, తిరిగి వాడటం, తిరిగి పొందటాన్ని 4R ల సూత్రం అంటారు. (Reduce, Recycle, Reuse, Recover)

4Rలు

1. **వాడకం తగ్గించడం:** ప్లాస్టిక్‌ల విచక్షణారహిత వాడకాన్ని తగ్గించడం.
2. **రీసైకిల్:** పాత వస్తువులను సేకరించి వాటిని తిరిగి ఉపయోగకరమైన వస్తువులుగా మార్చడం.
3. **తిరిగి వాడటం:** మనం వస్తువులను కొని ఇంటికి తెచ్చేటప్పుడు ప్రతిసారీ ప్లాస్టిక్ సంచులను కొని వాటిలో తెస్తాం. తర్వాత ఒక మూలన పడేస్తాం. వీటిలో కొన్ని తిరిగి వాడవచ్చు. లేదా వాటిని వాడటానికి సుముఖంగా ఉన్నవారికి ఇవ్వవచ్చు.
4. **తిరిగి పొందటం:** ఘన వ్యర్థాల నిర్వహణ విధానంలో పాటించవలసిన అంశాలపై ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుంది. సేకరించిన వ్యర్థాల నిర్వహణలో తిరిగి పొందడం అనే సూత్రం ప్రధానమైనది. ఈ వ్యర్థాలను విద్యుత్తు, ఉష్ణం, కంపోస్ట్, ఇంధనాలు వంటి వివిధ రూపాల్లోకి మార్చి తిరిగి వనరులుగా ఉపయోగించవచ్చు.

- **థర్మోప్లాస్టిక్:** వేడి చేసినప్పుడు ముడుచుకుపోయే, వంచడానికి వీలయ్యే ప్లాస్టిక్‌లను 'థర్మో ప్లాస్టిక్‌లు' అంటారు.




## థర్మో సెట్టింగ్ ప్లాస్టిక్

- ప్లాస్టిక్‌లను ఒకసారి మలిచిన తర్వాత వేడి చేయటం ద్వారా మృదువుగా మార్చలేకపోతే అటువంటి ప్లాస్టిక్‌లను 'థర్మో సెట్టింగ్ ప్లాస్టిక్' అంటారు.

**జీవ విచ్ఛిన్నం చెందేవి:** సహజ ప్రక్రియ ద్వారా పదార్థాలు సులువుగా వియోగం చెందితే ఆ పదార్థాలను 'జీవ విచ్ఛిన్నం చెందే పదార్థాలు' అంటారు.

**జీవ విచ్ఛిన్నం చెందనివి:** సహజ ప్రక్రియ ద్వారా వియోగం చెందకపోతే వాటిని 'జీవ విచ్ఛిన్నం చెందని పదార్థాలు' అంటారు.

## ప్లాస్టిక్ ఉపయోగాలు

- ప్లాస్టిక్ నీరు, ఇతర రసాయనాలతో చర్య జరపదు.
- పదార్థాలను క్షయం చేయదు
- ప్లాస్టిక్ చాలా తేలికైనది, దృఢమైనది, మన్నికైనది.
- ప్లాస్టిక్ పరిమాణంలోనే, విభిన్న రూపాల్లోకి మలచగలిగేదిగా ఉంటుంది.
- ప్లాస్టిక్ వస్తువులు లోహాల కంటే తక్కువ ధరకు లభిస్తాయి.
- ప్లాస్టిక్ ఉష్ణ సంబంధ, విద్యుత్తు బంధక పదార్థాలు.
- ప్లాస్టిక్ వివిధ రంగుల్లో తయారు చేసుకోవచ్చు.
- పై కారణాల వల్ల ప్లాస్టిక్ పాత్రలను, వస్తువులను భద్రపరుచుకొనేందుకు వాడుతారు.

## ప్లాస్టిక్ ధర్మాలు

1. ప్లాస్టిక్ చర్యాశీలత లేనిది, క్షయం గాని పదార్థం.
2. తేలికైనది, దృఢంగా ఉండే పదార్థం.
3. దీన్ని మనకు కావలసిన వివిధ ఆకృతుల్లో మార్చవచ్చు.
4. విద్యుత్తు బంధక పదార్థం.
5. అధమ విద్యుత్తు వాహకాలు.

**పాలిస్టర్ ధర్మాలు**

1. పాలిస్టర్ ముడతలు పడదు.
2. ఇది బలంగా, తేలికగా ఉంటుంది.
3. తక్కువ నీటిని శోషణం చేసుకుంటుంది.
4. ఇది త్వరగా ఆరిపోతుంది.
5. ఎక్కువ కాలం మన్నికగా ఉంటుంది.
6. అధిక ఒత్తిడిని తట్టుకోగలదు.

**పాలిస్టర్ ఉపయోగాలు**

1. పాలిస్టర్ ప్యాంట్స్, షర్ట్స్, సూట్స్, దుప్పట్లు తయారు చేయటానికి ఉపయోగిస్తారు.
2. దీన్ని ప్లాస్టిక్ సీసాలు, ఫిల్మ్‌లు, వైర్లు బకెట్ల తయారీలో ఉపయోగిస్తారు.
3. పాలిస్టర్‌ను మిగిలిన దారాలతో మిశ్రణం చేయడానికి ఉపయోగిస్తారు.

**నైలాన్ ధర్మాలు**

1. నైలాన్ దారం బలంగా, స్థితిస్థాపకతను కలిగి ఉంటుంది.
2. ఇది మెరుపును కలిగి ఉంటుంది.
3. ఇది తేలికైనది, అధిక ఒత్తిడిని తట్టుకోగలదు.
4. ఇది తక్కువ నీటిని పీల్చుకుంటుంది, త్వరగా ఆరుతుంది.
5. ఇది మన్నికైనది.
5. ఇది ముడతలు పడదు.

**నైలాన్ ఉపయోగాలు**

1. నైలాన్‌తో బ్రష్ కుంచె, తాళ్లు, చేపల వలలు, టెంట్ తాళ్లు, పారాచూట్ తాళ్లు తయారు చేస్తారు.
2. నైలాన్‌తో చీరలు, స్త్రీల మేజోళ్లు, గుడారాలు, బెల్టులు తయారు చేస్తారు.
3. ఈత దుస్తులు, లోదుస్తులు, తెరచాపలు, గొడుగులు, బట్టలు కార్లటైర్లు తయారు చేస్తారు.

## ఈశాన్య రుతుపవన కాలం

- ఈశాన్య రుతుపవన కాలాన్ని తిరోగమన రుతుపవన కాలం అని కూడా అంటారు.
- అక్టోబరులో హిందూ మహాసముద్రం మీద అల్పపీడనం, ఆసియా ఖండంపై(సైబీరియా) అధిక పీడనం కేంద్రీకృతమవుతాయి.
- అందువల్ల ఈశాన్య వ్యాపార పవనాలు ఈశాన్య రుతుపవనాలుగా మారి, సైబీరియా నుంచి హిందూ మహాసముద్రం మీదకు వీస్తుంటాయి. వీటిని ఈశాన్య రుతుపవనాలు అంటారు.
- ఈ పవనాలు అధిక పీడన ప్రాంతం నుంచి అల్పపీడన ప్రాంతం వైపు వీయడం వల్ల ఆ ప్రాంతం వాయుగుండంగా మారుతుంది.
- ఈ వాయుగుండం చక్రవాత లక్షణాలు కలిగి భారత తీర ప్రాంతాన్ని తుఫానులకు గురి చేస్తుంది.
- ఈశాన్య గాలులను తమిళనాడులో అడ్డగించే కొండలు షెవరాయ్ కొండలు.
- ఈశాన్య రుతుపవనాల వల్ల తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా జిల్లాలు అధిక వర్షపాతాన్ని పొందుతాయి.

లా నినా

- దక్షిణ అమెరికా ఖండంలోని పెరూ తీరంగల పసిఫిక్ మహాసముద్రం చల్లబడటాన్ని 'లా నినా' అని అంటారు.
- లా నినా సంభవించినప్పుడు భారత్‌లో రుతుపవనాలు చురుగ్గా కదిలి అధిక వర్షపాతం నమోదవుతుంది.
- ప్రపంచంలో అత్యధిక ఉష్ణోగ్రత ప్రాంతం- అజీజియా (58 డిగ్రీల సెల్సియస్- లిబియాదేశం)
- ప్రపంచంలో అత్యల్ప ఉష్ణోగ్రత ప్రాంతం- వోస్టాక్ (88.3 డిగ్రీల సెల్సియస్- అంటార్కిటికా ఖండం)
- భారతదేశం అత్యధిక ఉష్ణోగ్రత ప్రాంతం- బ్రియావ్యాలీ (56 డిగ్రీల సెల్సియస్-రాజస్థాన్)
- భారతదేశంలో అత్యల్ప ఉష్ణోగ్రత ప్రాంతం -డ్రాస్ సెక్టార్(-45 డిగ్రీల సెల్సియస్)
- ప్రపంచంలో అత్యధిక వర్షపాతం - వయలిలి (1234.4 సెం.మీ హవాయ్ దీవులు)

**భారతదేశంలో అత్యల్ప వర్షపాతం**

1. లేహ్(జమ్మూకశ్మీర్)
2. జైసల్మేర్ (రాజస్థాన్)

**భారతదేశంలో అత్యధిక వర్షపాతం**

1. మాసిన్‌రామ్ – మేఘాలయ –1187 సెం.మీ
2. చిరపుంజి – మేఘాలయ –1141 సెం.మీ

**నైరుతి రుతుపవనాల**

| ప్రవేశ కాలం | వర్షపాతం పొందే ప్రాంతాలు |
|---|---|
| జూన్ 1 | కేరళ తీరం |
| జూన్ 5 | కర్ణాటక |
| జూన్ 10 | ముంబయి |
| జూన్ 15 | గుజరాత్, ఉత్తరప్రదేశ్ |
| జూలై 1 | ఢిల్లీ, పంజాబ్ |
| జూలై 15 | భారతదేశమంతా వ్యాప్తి |

1. **కింది వాటిని జతపరచండి.**

| రాష్ట్రం | వర్షపాతం వివిధ పేర్లు |
|---|---|
| 1. ఉత్తరప్రదేశ్ | ఎ. అంధీలు |
| 2. పశ్చిమ బెంగాల్ | బి. కాలాబైశాఖీలు |
| 3. అసోం | సి. నార్వెస్టర్స్ |
| 4. కర్ణాటక | డి. చెర్రీ బ్లాసమ్స్ |

1) ఎ-2, బి-1, సి-3, డి-4
2) ఎ-1, బి-4, సి-3, డి-2
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-1, బి-2, సి-3, డి-4

2. **భారతదేశ శీతోష్ణస్థితిని మౌలికంగా ఎలా చెప్పవచ్చు?**
1) అయన రేఖా శీతోష్ణస్థితి
2) ఉప అయన ఉష్ణమండల శీతోష్ణస్థితి
3) ఉష్ణమండల రుతుపవన శీతోష్ణస్థితి
4) సమశీతల శీతోష్ణస్థితి

3. **నైరుతి రుతు పవనాలు మొట్టమొదట ప్రవేశించే ప్రాంతం?**
1) మలబార్ తీరం 2) కొంకన్ తీరం
3) కోరమండల్ తీరం 4) సర్కార్ తీరం

4. **నైరుతి రుతుపవనాల సమయంలో వర్షం పొందని ప్రాంతం ఏది?**
1) జైపూర్ 2) తంజావూర్
3) జబల్‌పూర్ 4) కొచ్చిన్

5. **భారతదేశంలో రుతుపవనాలు రావడానికి అతి ముఖ్యమైన కారణం ఏమిటి?**
1) ఉత్తర భారతదేశం, దక్షిణ భారతదేశం మధ్య ఉష్ణోగ్రతా వైవిధ్యం
2) భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్నందువల్ల
3) భారతదేశం, హిందూ మహాసముద్రం మధ్య ఉష్ణోగ్రతా వైవిధ్యం
4) వేసవి శీతాకాలాల ఉష్ణోగ్రతల మధ్య భేదం

6. **కింది వాటిని జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. అజ్మీర్ | 1. 100-200 సెం.మీ వర్షపాతం |
| బి. భోపాల్ | 2. 200 సెం.మీ కంటే ఎక్కువ వర్షపాతం |
| సి. మంగుళూరు | 3. 50-100 సెం.మీ వర్షపాతం |
| డి. బుర్ద్వాన్ | 4. 50 సెం.మీ కంటే తక్కువ వర్షపాతం |

1) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
3) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి
4) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

7. **శీతాకాలంలో భారతదేశంలో వచ్చే వర్షాలకు కారణం?**
1) చక్రవాతాలు
2) పశ్చిమ విక్షోభాలు
3) సంవహనాలు
4) కుంభవృష్టి వర్షాలు

8. **భారతదేశంలో పశ్చిమ అలజడుల వల్ల ఎక్కువగా వర్షపాతం పొందే ప్రాంతం ఏది?**
1) సట్లెజ్- యమునా మైదానం
2) చంబల్ -యమునా మైదానం
3) పశ్చిమ రాజస్థాన్ 4) కశ్మీర్ లోయ

9. **'అక్టోబర్ హీట్'కు కారణం ఏమిటి?**
1) బెంగాల్ మైదాన ప్రాంతంలో అక్టోబర్‌లో వాతావరణంలో ఆర్ద్రత పరిమాణం అధికంగా ఉండటం
2) పొడి, వేడి వాతావరణం
3) పవనాల వేగం తక్కువగా ఉండటం
4) గంగా మైదానంలో ఏర్పడే అల్పపీడన ద్రోణి

10. **మేఘాలయాలో అత్యధిక వర్షపాతం సంభవించే మాసిన్‌రామ్ ఏ కొండల్లో ఉంది?**
1) నాగా కొండలు 2) మిష్మీ కొండలు
3) ఖాసీ కొండలు 4) సాత్పురా కొండలు

11. **దేశంలో సంవత్సరాన్ని ఎన్ని కాలాలుగా వాతావరణ శాఖ విభజించింది?**
1) 3 2) 4 3) 5 4) 6

12. **భారతదేశంలో నైరుతి రుతుపవన కాలం ఎప్పుడు వస్తుంది?**
1) మార్చి – జూన్ మధ్య
2) జూన్ మధ్య నుంచి సెప్టెంబర్ వరకు
3) అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు
4) మే నుంచి అక్టోబర్ వరకు

13. **వేసవికాలంలో ఉత్తర భారతదేశం నుంచి దక్షిణ భారతదేశానికి వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రతలు?**
1) తగ్గుతాయి 2) పెరుగుతాయి
3) మార్పు ఉండదు
4) పెరిగి, తగ్గుతాయి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4 | 2-3 | 3-1 | 4 -2 |
| 5-3 | 6-1 | 7-2 | 8 -1 |
| 9-1 | 10-3 | 11-2 | 12-2 |
| 13-1 | | | |

నిపుణ విద్య, ఉద్యోగ సమాచారం

### మహబూబాబాద్ జీఎంసీలో...

**మహబూబాబాద్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాల కాంట్రాక్టు/హానరోరియం ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.**

- మొత్తం ఖాళీలు: 96
- పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ట్యూటర్, సీనియర్ రెసిడెంట్స్
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీ: మార్చి 16
- వెబ్‌సైట్: http://gmcmahabubad.org

### జయశంకర్ భూపాలపల్లిలో జీఎంసీలో...

**జయశంకర్ భూపాలపల్లిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలోకింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 65
- పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- విభాగాలు: ఫార్మకాలజీ, పాథాలజీ, మైక్రోబయాలజీ, అనాటమీ, జనరల్ సర్జరీ, గైనకాలజీ, డెర్మటాలజీ, రేడియాలజీ తదితరాలు
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీ: మార్చి 16
- వెబ్‌సైట్: www.gmcbhpl.com

### ఫోరెన్సిక్ యూనివర్సిటీలో...

**నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 70
- పోస్టులు: ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సైంటిఫిక్/టెక్నికల్ డిప్యూటీ డైరెక్టర్, జేఎస్‌వో, ఎస్ఎస్‌ఏ తదితరాలు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 14
- వెబ్‌సైట్: www.nfsu.ac.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్.. తెలంగాణ చరిత్ర, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# తెలంగాణ రాష్ట్రంలో చెరువుల పునరుద్ధరణ పథకం ఏది?

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర




1. **కింది వాక్యాలను పరిశీలించండి?**
ఎ) ప్రధాన మంత్రి పంటల బీమా పథకం 2015లో ప్రారంభించారు
బి) ఆహార పంటలు (ధాన్యాలు, చిరుధాన్యాలు పప్పులు), నూనె గింజలు, వార్షిక వాణిజ్య పంటలు, శ్రీ ఉద్యాన పంటలకు ఈ బీమా పథకం వర్తిస్తుంది
సి) ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది
సరైన జవాబును ఎంపిక చేయండి.
1) ఎ, సి 2) ఎ, బి, సి
3) ఎ, బి డి) ఎ, సి

2. **కింది జతలను పరిశీలించండి.**
వ్యవసాయయోగ్యమైన కమాండ్ ప్రాంతం ప్రాజెక్టు పథకం
ఎ) 10,000 హెక్టార్లకు మించి – మేజర్ ఇరిగేషన్
బి) 10,000 నుంచి 25,000 ఎకరాల వరకు సాగు చేయగల భూమి- మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్
సి) 10,000 ఎకరాల వరకు సాగు చేయగల భూమి – మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్
**సరైన జతలను ఎంపిక చేయండి?**
ఎ) బి, సి బి) ఎ, సి
సి) ఎ డి) బి

3. **కింది సాగునీటి పథకాల్లో ఏవి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్నాయి?**
ఎ) చనాకా- కొరాటా ప్రాజెక్టు
2) మత్తడి వాగు ప్రాజెక్టు
3) నీల్వాయి ప్రాజెక్టు
డి) సదర్‌మట్ ప్రాజెక్టు
ఇ) సాత్నాలా ప్రాజెక్టు
సరైన జవాబును ఎంపిక చేయండి?
1) సి, డి, ఇ 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి, ఇ 4) ఎ, బి, ఇ

4. **2011 జనాభా లెక్కలు, తెలంగాణ ప్రభుత్వం ప్రకారం లింగ నిష్పత్తి గురించి కింది వివరణలను పరిశీలించండి?**
ఎ) తెలంగాణలో 2011లో లింగనిష్పత్తి 988 అంటే అది స్త్రీలకు అనుకూలంగా లేదని సూచిస్తుంది
బి) జిల్లాల వారీ లైంగిక నిష్పత్తి ప్రకారం తెలంగాణలోని 11 జిల్లాల్లో పురుష జనాభా కంటే స్త్రీ జనాభా అధికంగా ఉంది
సి) 13 జిల్లాల్లో లైంగిక నిష్పత్తి రాష్ట్ర సగటు కంటే తక్కువగా ఉంది
డి) 21 జిల్లాల్లో లైంగిక నిష్పత్తి రాష్ట్ర సగటు కంటే ఎక్కువగా ఉంది
సరైన జవాబును ఎంపిక చేయండి.
బి, డి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, సి

5. **భూ పంపిణీ, భూ శాసనం అమలును సమీక్షించడానికి 2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ కమిటీని నియమించింది?**
1) సి.హెచ్. హనుమంతరావు కమిటీ
2) జయతి ఘోష్ కమిటీ
3) రోశయ్య కమిటీ
4) కోనేరు రంగారావు కమిటీ

6. **2011 జనాభా గణాంకాలు, తెలంగాణ ప్రభుత్వం ప్రకారం తెలంగాణలోని కింది జిల్లాల్లో ప్రస్తుత ధరల్లో తలసరి ఆదాయం (2016-17 ) రాష్ట్ర సగటు తలసరి ఆదాయం కంటే అధికంగా ఉంది. ప్రస్తుత ధరల్లో తలసరి ఆదాయం ఆధారంగా కింది జిల్లాలను అవరోహణ క్రమంలో అమర్చండి.**
ఎ) హైదరాబాద్
బి) మేడ్చల్ – మల్కాజిగిరి
సి) రంగారెడ్డి డి) సంగారెడ్డి
1) డి, బి, ఎ, సి 2) సి, ఎ, బి, డి
3) ఎ, సి, బి, డి 4) బి, ఎ, సి, డి

7. **సాలార్‌జంగ్ సంస్కరణలకు పూర్వం నిజాం పాలనలో 1853 వరకు తాలూకాదారులు వసూలు చేసే శిస్తులో ఎంత భాగం వేతనంగా చెల్లించడానికి ప్రభుత్వం అనుమతించింది?**
1) భూమి శిస్తులో 1/8వ వంతు
2) భూమి శిస్తులో 1/4వ వంతు
3) భూమి శిస్తులో 1/6వ వంతు
4) భూమి శిస్తులో 1/5వ వంతు

8. **తెలంగాణ గ్రామ జ్యోతి స్కీం గురించి కింది వ్యాఖ్యలను పరిశీలించండి?**
ఎ) 2015, ఆగస్టు 17 న ఈ స్కీంను ప్రారంభించారు
బి) ఈ స్కీం గ్రామాల సాధికారతకు సంబంధించినది
సి) నిజామాబాద్ జిల్లా మోతె గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు
డి) ప్రణాళికా రచన, సామూహిక నిర్ణయాల్లో ప్రజల భాగస్వామ్యంతో సమ్మిళిత, సంపూర్ణమైన గ్రామ అభివృద్ధి ఈ స్కీం ముఖ్య ఉద్దేశాల్లో ఒకటి
**సరైన జవాబును ఎంపిక చేయండి**
1) బి, సి, డి 2) ఎ, బి, డి
3) ఎ, డి 4) ఎ, బి, సి

9. **కింది వాటిని జతపరచండి?**

| పథకం / పాలసీ | అమలు పరిచిన తేదీ |
|---|---|
| 1) టీఎస్ ఐపాస్ | 1) జనవరి 1, 2015 |
| 2) షీ టీం | 2) అక్టోబర్ 2, 2014 |
| సి) ఆరోగ్య లక్ష్మి | 3) జూన్ 12 2014 |
| డి) హరిత హారం | 4) అక్టోబర్ 24, 2014 |
| ఇ) షాదీముబారక్ | 5) ఏప్రిల్ 1, 2016 |
| | 6) జూలై 3, 2015 |

1) ఎ-4, బి-6, సి-2, డి-5, ఇ-3
2) ఎ-2, బి-5, సి-3, డి-6, ఇ-1
3) ఎ-5, బి-4, సి-1, డి-6, ఇ-2
4) ఎ-3, బి-5, సి-1, డి-6, ఇ-2

10. **కింది వ్యాఖ్యలు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సబ్సిడీలపై గొర్రెలు పెంచే కుటుంబాలకు గొర్రెల పంపిణీకి సంబంధించినవి.**
ఎ) 2017, జూన్ 2న ఈ స్కీం ప్రారంభించారు
బి) ఈ పథకాన్ని కొండపాక గ్రామం సిద్దిపేట జిల్లాలో ప్రారంభించారు
సి) ఈ స్కీం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు
డి) గొర్రెలకు సంబంధించి ఆరోగ్యపరమైన సమస్యలకు టోల్‌ఫ్రీ హెల్ప్ లైన్ నంబర్ 2017
**సరికాని వ్యాఖ్యలను ఎంపిక చేయండి?**
1) ఎ, డి 2) బి, సి, డి
3) ఎ, సి 4) బి, డి

11. **బర్రెల పంపిణీ స్కీం గురించి కింది వ్యాఖ్యలను పరిశీలించండి?**
ఎ) ఈ స్కీం పాడి రైతులకు బర్రెల పంపిణీకి సంబంధించింది. ఇది తెలంగాణ ప్రభుత్వం ఆమోదం పొంది, 2018-19 నుంచి అమల్లోకి వచ్చింది
బి) అందరు లబ్ధిదారులకు యూనిట్ ఖర్చుపైన 50 శాతం సబ్సిడీ ఇస్తారు
సి) సుమారు రెండు లక్షల కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతారు
డి) రవాణా ఖర్చు రూ.5,000 కాకుండా ఒక బర్రె యూనిట్ ఖర్చు రూ.60,000లకు మించకూడదు
సరైన జవాబును ఎంపిక చేయండి
1) ఎ, బి, డి 2) బి, సి, డి
3) ఎ, సి 4 ) బి, డి

12. **ఎంత ఆర్థిక వ్యయంతో సమీకృత మత్స్య అభివృద్ధి స్కీం (IFDS)ను తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది?**
1) రూ.10,000 కోట్లు
2) రూ.15,600 కోట్లు
3) రూ.5,500 కోట్లు
4) రూ.6,800 కోట్లు

13. **తెలంగాణ గ్రామీణ సమ్మిళిత అభివృద్ధి పథకం గురించి కింది వ్యాఖ్యలను పరిశీలించండి?**
ఎ) దీన్ని తెలంగాణ పల్లె ప్రగతి పథకం అని కూడా పిలుస్తారు
బి) చిన్న, సన్నకారు రైతులు, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఈ స్కీం వల్ల లబ్ధి పొందుతారు
సి) తెలంగాణ రాష్ట్ర సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ' (SERP) ఈ పథకాన్ని అమలు చేస్తుంది
డి) ప్రపంచ బ్యాంకు ఈ పథకానికి గాను తెలంగాణ రాష్ట్రానికి రుణాన్ని ఇవ్వడానికి అనుమతిని ఇచ్చింది
**సరైన జవాబును ఎంపిక చేయండి?**
1) ఎ, డి 2) ఎ, బి, సి, డి
3) ఎ, బి, సి 4) బి, సి, డి

14. **మిషన్ కాకతీయ గురించి కింద ఇచ్చిన వ్యాఖ్యలను పరిశీలించండి?**
ఎ) ఇది తెలంగాణ రాష్ట్రంలో చెరువుల పునరుద్ధరణ పథకం
బి) సదాశివనగర్‌లో 2015, మార్చి 12 న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించాడు
సి) ఈ పథకం ద్వారా 46,531 చెరువులను 5 సంవత్సరాల్లో పునరుద్ధరణ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది
డి) దీన్ని మన ఊరు- మన చెరువు అని కూడా పిలుస్తారు
కింది వాటిలో సరైన జవాబును ఎంపిక చేయండి?
1) బి, సి 2) ఎ, డి
3) ఎ, బి, సి, డి 4) ఎ, సి,

15. **తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కింది జతలను పరిశీలించండి?**
1) టి- హెచ్ఏఆర్‌టీ (T-HART): తెలంగాణ తోటల పెంపకం, వ్యవసాయ పరిశోధన, శిక్షణ.
2) టి- అసిస్ట్ (T-ASSIT): చిన్న తరహా పరిశ్రమల నైపుణ్యాల టెక్నాలజీ వేగవంతం చేయడం
3) టి- అసిస్ట్ (T-ASSIT): తెలంగాణ అడ్వాన్స్‌డ్ సాలిడ్ స్టేట్ ఇల్యూమినేషన్ సిస్టమ్స్ అండ్ టెక్నాలజీస్
డి) రిచ్(RICH): హైదరాబాద్ పరిశోధన, ఆవిష్కరణ సర్కిల్
**సరైన జవాబును గుర్తించండి?**
1) ఎ, సి 2) బి, డి
3) ఎ, బి, డి 4) ఎ, సి, డి

16. **కింది జిల్లాల్లో ఉత్తర తెలంగాణ వ్యవసాయ శీతోష్ణస్థితి మండలం(జోన్) పరిధిలోకి రాని జిల్లా?**
1) నిర్మల్
2) సిద్దిపేట
3) నిజామాబాద్
4) రాజన్న సిరిసిల్ల

17. **తెలంగాణలోని జాతీయ రహదారులకు సంబంధించి కింది వివరణలను పరిశీలించండి?**
ఎ) రాష్ట్రంలో 17 జాతీయ రహదారులు ఉన్నాయి
బి) రాష్ట్రంలో ఉన్న అన్ని జాతీయ రహదారులు కలిపి మొత్తం 3,862 కి.మీ. (దాదాపు) పొడవును కలిగి ఉన్నాయి.
సి) తెలంగాణలో నోటిఫైడ్ జాతీయ రహదారుల సాంద్రత 100 చ.కి.మీ కాగా జాతీయ స్థాయిలో సగటు సాంద్రత 3.02 కి.మీ. ఉంది
సరైన వివరణలను ఎంపిక చేయండి?
1) ఎ, బి 2) బి, సి
3) ఎ 4) ఎ, సి

18. **కింది వివరణలను పరిశీలించండి?**
ఎ) తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 100 శాతం ఇన్‌పుట్ సబ్సిడీ పథకం వల్ల షెడ్యూల్డ్ కులాలు/ షెడ్యూల్డ్ వర్గాలకు చెందిన ప్రజలు లక్ష రూపాయల వరకు పొందుతారు
బి) భూమి లేని షెడ్యూల్డ్ కులాల/ షెడ్యూల్డ్ తెగల మహిళలకు 3 ఎకరాల చొప్పున వ్యవసాయ భూమి కేటాయింపు చేయడం తెలంగాణ ప్రభుత్వం భూ పంపిణీ పథకం లక్ష్యం
పై వాటిలో సరైన జవాబు ఏది?
1) ఎ, బి రెండూ సరైనవి
2) ఎ, బి రెండూ సరైనవి కాదు
3) ఎ మాత్రమే సరైనది
4) బి మాత్రమే సరైనది

19. **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కింది పథకాలను అవి ఆరంభించిన ప్రదేశం/ప్రాంతంతో జతపరచండి?**
ఎ) అసరా పెన్షన్ 1) కొత్తూరు
బి) మిషన్ భగీరథ 2) గంగదేవిపల్లి
సి) గ్రామజ్యోతి 3) సదాశివ నగర్
డి) మిషన్ కాకతీయ 4) కోమటిబండ
1) ఎ-1, బి-4, సి-2, డి-3
2) ఎ-2, బి-4, సి-3, డి-1
3) ఎ-4, బి-1, సి-2, డి-3
4) ఎ-1, బి-3, సి-4, డి-2

20. **ప్రతిపాదన (ఎ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని 2015లో ప్రారంభించింది.**
**కారణం(ఆర్): దీనివల్ల ఇప్పటి వరకు 32.7 లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందారు.**
1) (ఎ), (ఆర్) కరెక్టు, (ఆర్) (ఎ) కు సరైన వివరణ
2) (ఎ), (ఆర్) కరెక్టు, కానీ (ఆర్) (ఎ) కు సరైన వివరణ కాదు
3) (ఆర్) కరెక్టు, కానీ (ఆర్) తప్పు
4) (ఎ) తప్పు, కానీ (ఆర్) కరెక్టు

21. **నేషనల్ శాంపిల్ సర్వే 70వ రౌండు ప్రకారం తెలంగాణలో రైతులు రుణాన్ని ఎంత శాతంగా గుర్తించారు?**
1) 60 శాతం 2) 74 శాతం
3) 50 శాతం 4) 89 శాతం

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4 | 2-1 | 3-4 | 4-3 |
| 5-4 | 6-2 | 7-1 | 8-3 |
| 9-3 | 10-1 | 11-3 | 12-1 |
| 13-2 | 14-3 | 15-2 | 16-2 |
| 17-3 | 18-2 | 19-1 | 20-1 |
| 21-4 | 22-3 | | |